Namasthe Telangana Dt 07/01/14




సదస్సులో ప్రసంగిస్తున్న మెట్రోరైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి

# 'సివిల్ ఇంజినీరింగ్'పై అంతర్జాతీయ సదస్సు

## ◆ప్రారంభించిన మెట్రోరైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి

**దుండిగల్, టీ మీడియా:** కుత్బుల్లాపూర్ మండలం బాచుపల్లిలోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్' అంశంపై మూడురోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి సదస్సు సోమవారం ప్రారంభమైంది. సివిల్ ఇంజినీరింగ్ ప్రముఖులు సదస్సులో పాల్గొని సివిల్ ఇంజినీరింగ్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ మెట్రోరైల్ ఎండీ ఎన్‌వీఎస్.రెడ్డి మాట్లాడుతూ సివిల్ అన్ని ఇంజినీరింగ్ విభాగాలకు తల్లిలాంటిదన్నారు. ఇంజినీర్ల ప్రతిభ వల్లే ప్రపంచంలోని పలు అద్భుత కట్టడాలు ఆవిష్కృతమయ్యాయన్నారు. నగరంలో మెట్రోరైల్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సివిల్ ఇంజినీర్ల ప్రతిభ వల్లే మెట్రో రైల్ నిర్మాణ పనులు రూపుదిద్దుకున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి డా. డీఎన్ రావు, కె.సత్యనారాయణ, జేఎం నాయుడు, మల్లేశ్వరరావు, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

Eenadu 07/01/14

# ఇంజినీరింగ్‌లో సివిల్ విభాగం తల్లిలాంటిది



మాట్లాడుతున్న ఎన్.వి.ఎస్.రెడ్డి



హాజరైన విద్యార్థినీవిద్యార్థులు

బాచుపల్లి(నిజాంపేట): ఇంజినీరింగ్ విభాగాలలో సివిల్ విభాగం తల్లి వంటిదని మెట్రోరైలు ప్రాజెక్టు ఎండీ ఎన్.వి. ఎస్. రెడ్డి పేర్కొన్నారు. బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో 'సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఆధునిక విధానాలు' అంశంపై మూడు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్‌వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అమలవుతున్న కొత్త మార్పులతో ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన కట్టడాలు సులభంగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు. నగరానికి మెట్రోరైలు ఆవశ్యకతను చెబుతూ ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అద్భుతమని, దీన్ని వేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన్ జ్యోతి సంస్థల ప్రధాన కార్యదర్శి డి.ఎన్.రావు, కె.సత్యనారాయణ, ప్రధాన పరిపాలనాధికారి ప్రొఫెసర్ జె.ఎం.నాయుడు, ప్రిన్సిపల్ డాక్టర్ సి.డి.నాయుడు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి మల్లేశ్వరరావు, కార్యక్రమ కన్వీనర్ మల్లిక పాల్గొన్నారు.